క్లుప్తంగా

మంత్రి జూపల్లిపై కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదు

పెంట్లవెల్లి: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలు సరికాదని మాజీ ఎంపీపీ గోవిందుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామన్‌గౌడ్‌లు అన్నారు. మండలంలోని జటప్రోల్ వారు విలేకరులతో మాట్లాడారు. దళితులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు కేటీఆర్ అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. మంత్రికి జూపల్లి కృష్ణారావుకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. అనంతరం కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాగిరెడ్డి, నరేష్‌యాదవ్, కృష్ణయ్య, గోపాల్, పెద్దగోపాల్, చిన్నగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: వికలాంగుల రిజర్వేషన్లను అమలు చేయాలని ఆ సంఘం నాయకులు కోట్ల గౌతం గురువారం ఓ ప్రకటనలో కోరారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొన్నారు.

విరాళాల సేకరణ



పెద్దకొత్తపల్లి: ఖమ్మం వరద బాధితుల కోసం నిరుద్యోగ జానపద కళాకారుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం కళాకారులు విరాళాలు సేకరించారు. విరాళాలను ముఖ్యమంత్రి సహాయనిధికి పంపిస్తామని కళాకారుల సంఘం నాయకులు వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో నర్సింహా, రాముడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తాడూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్‌అలీ అన్నారు. గురువారం స్వచ్ఛత హీ సేవపై మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

కోడేరు: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డైరెక్టర్‌కు సన్మానం

మన్ననూర్: అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన మన్ననూర్ గ్రామానికి చెందిన హన్మంత్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, రహీం, శ్రీనివాసులు, శంకరయ్య, వెంకటరమణ, సత్యనారాయణ, కుమారస్వామి, యశ్వంత్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థినుల ఎంపిక

కల్వకుర్తి టౌన్: రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ అథ్లెటిక్ పోటీలకు పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు లహరి, శ్రీలేఖ, వైష్ణవి, అక్షరలు ఎంపికైనట్లు గురువారం ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



తాడూరు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎంపీడీఓ బ్రహ్మచారి అన్నారు. గురువారం మండలంలోని యాదిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నారులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని సూచించారు.

ఆకట్టుకున్న ప్రోగ్రాం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ గణేశ్ యువక బృందం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన టీవీ నటుల కామెడీ షో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మహిళా పాత్రలో కమెడియన్ వినోద్ ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తారు. గడ్డం నవీన్, కెవ్వు కార్తీక్, చిట్టిబాబు, నాగతేజ, మోహన్‌లాల్, అప్పారావు, ఫైమాలు, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, శశికళ శివశంకర్, అశోక్‌రెడ్డి, ఎల్లయ్య, యువకులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు తెలపండి

సాక్షి, నెట్‌వర్క్: ఇటీవల ప్రదర్శించిన ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీఓ మనోహర్ పేర్కొన్నారు. గురువారం కొల్లాపూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ప్రచురించిన ఓటర్ల జాబితాను వారికి అందజేశారు. జాబితా గూర్చి చర్చించారు. సమావేశంలో డీఎల్‌పీఓ శ్రీరాములు, సూపరిండెంట్ శేఖర్‌గౌడ్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఐ, సీపీఎం నాయకులు ఉన్నారు.

- కల్వకుర్తి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో ఎంపీడీఓ వెంకటరాములు సమావేశం నిర్వహించారు. మండలంలో 31022 ఓట్లు ఉన్నాయన్నారు. ఇందులో 14955 పురుష ఓటర్లు, 15903 మహిళా ఓటర్లు, 2 థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను చెప్పాలని సూచించారు. ఎంపీఓ సునీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, సీపీఎం, జనసేన సీపీఐ, టీడీపీ ఆంజనేయులు, రవి, పరశురాములు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.
- ఉప్పునుంతల ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులతో ఎంపీడీఓ మోహన్‌లాల్ ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీఓ నారాయణ, ఆయా పార్టీల నాయకులు అనంతరెడ్డి, రవీందర్‌రావు, నాగరాజు, శేఖర్‌గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.
- అమ్రాబాద్ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీఓ వెంకటయ్య మాట్లాడారు. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు 21వతేదీ వరకు లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28న తుది జాబితా ప్రకటిస్తారన్నారు. రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఎంపీఈఓ కరణ్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.
- వెల్దండలో రాజకీయ పార్టీల నాయకులతో మండల ప్రత్యేక అధికారి ఖాజా నిజాం అలీ, చారకొండలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ సమావేశం అయ్యారు. వెల్దండ ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, ఆయా పార్టీల నాయకులు మోతీలాల్ నాయక్, యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, అనిల్, చారకొండ ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గణేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, బీఆర్‌ఎస్, సీపీఎం నాయకులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో హాజరైన అధికారులు, నాయకులు



కల్వకుర్తిలో



ఉప్పునుంతలలో..



వెల్దండలో..

భావితరాల కోసం మొక్కలు నాటుదాం



అచ్చంపేట మండలం రంగాపూర్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: భావి తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని రంగాపూర్ సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎఫ్‌ఓ రోహిత్‌గోపిడితో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. మొక్కలు నాటేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద నిర్మించిన జంగిల్ నెస్ట్ డీలక్స్ ఏసీ విశ్రాంతి గదులను డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. యాత్రికుల సౌకర్యార్థం అన్ని హంగులతో డీలక్స్ ఏసీ రూమ్‌లను నిర్మించిన ఎండీ జాకీర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. రాత్రివేళ చెక్‌పోస్టు వద్ద యాత్రికులు సేద తీరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి: కల్వకుర్తి ఎత్తిపోతల ఆయకట్టు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. గురువారం కల్వకుర్తి మండలం జీడిపల్లిలో తెగిన కేఎల్ఐ కాలువను, మిడ్జిల్ మండలం మున్ననూరు వద్ద తెగిన కెఎల్ఐ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ ఎస్ఈ ఏఎస్ఎన్ రెడ్డి, ఈఈ శ్రీకాంత్‌లకు వెంటనే పనులు పూర్తి చేసి నీరందే విధంగా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఈ దేవానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు రమేష్, రైతులు ఉన్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు



తెలకపల్లిలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

తెలకపల్లి: మండల కేంద్రంతో పాటు గౌరెడ్డిపల్లి, లక్కారం, గోలగుండం, పెద్దూరు, ఆలేరు, బొప్పల్లి, పెద్దపల్లి, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. రాష్ట్ర కౌన్సెలర్ రఘురాం రెడ్డి, మండల అధ్యక్షుడు విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జహంగీర్ పాష, జిల్లా కౌన్సిలర్ బి విష్ణు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు ఎత్తం, కొండ్రావుపల్లి, నర్సాయిపల్లిలో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, వహిద్‌ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడూరు: పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తాడూరుతో పాటు పాపగల్, శిర్సవాడ, గోవిందాయిపల్లి, ఎట్టిదారిపల్లి, అంతారం, ఆకునెల్లికుదురు గ్రామాల్లోని పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో సుధాకర్, శ్రీనివాస్, వెంకటేష్, కాటమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న తహసీల్దార్ పాండునాయక్

లింగాల: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ పాండునాయక్ అన్నారు. పోషణ మాసోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, ఇతర పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. అనంతరం పదవీ విరమణ పొందిన 5 మంది అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, గిరిజ, హెచ్‌ఎం రామస్వామి, ఏఆర్ఐ అనికుమార్, నాయకులు రాజునాయక్, బాలాజీ, శ్రీశైలం, విజయలక్ష్మి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీని అరెస్టు చేయాలని ధర్నా



నాగర్‌కర్నూల్‌లో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ క్రైం: వైద్యం కోసం వచ్చిన వివాహితతో అసభ్యంగా ప్రవర్తించిన ఆర్‌ఎంపీ సమీని అరెస్టు చేయాలని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉన్న న్యూలైఫ్ ఆస్పత్రి ఎదుట బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ పార్టీల నాయకులు ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న సీఐ కనకయ్య గౌడ్ ఆస్పత్రి వద్దకు చేరుకొని ఆర్‌ఎంపీ సమీని అరెస్టు చేస్తామని బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అనంతరం బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆర్‌ఎంపీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది.

నాగర్‌కర్నూల్‌రూరల్: మహిళలో అసభ్యంగా ప్రవర్తించిన ఆర్‌ఎంపీని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్‌ఎంపీని అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు గుంపల్లి అశోక్, రామయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీమా కంపెనీలకు ప్రవేశం కల్పించొద్దు



కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మిక సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను అమలు చేసే ప్రక్రియలో భాగంగా కార్మికుల సంక్షేమ బోర్డులో బీమా కంపెనీలకు ప్రవేశం కల్పించొద్దని యూనియన్ నాయకుడు రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వద్ద సంక్షేమ బోర్డు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. నిర్మాణ రంగ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును ప్రభుత్వం కార్మికులకు దూరం చేస్తుందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా సెప్టెంబర్ 23న హైదరాబాద్‌లో జరిగే కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, పాదిల రామయ్య, అశోక్, యాదయ్య, ప్రభాకర్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం



మన్ననూర్ గిరిజన పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న ఎంఆర్‌డీఎస్ సభ్యులు

కల్వకుర్తిరూరల్: ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దామని ఐసీటీసీ కౌన్సెలర్ లింగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తాండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం సబ్‌సెంటర్‌లో కరపత్రాలను పంపిణీ చేశారు. వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1097కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంనర్సింగ్‌దేవ్, ఏఎన్‌ఎం బాలమణి, ఆశావర్కర్ వెన్నెల, వసంత తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక గిరిజన ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ఎంఆర్‌డీఎస్ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యుడు కుంద లింగం హెచ్ఐవీపై అవగాహన కల్పించారు. బాగా చదివి ఉన్నతస్థానంలో స్థిరపడాలన్నారు. అనంతరం మన్ననూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో దగ్గు, జలుబు, స్వల్ప జ్వరం, చర్మ వ్యాధులకు సంబంధించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సిద్దార్థ మహదేవ్, శ్రీధర్, వైద్యాధికారి గౌతమ్, ఎంఆర్‌డీఎస్ సంస్థ సభ్యులు రాజు, సరస్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ ప్రసవాలు



మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మణ్

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇస్తారని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని టీఎన్‌జీఓ భవనంలో రఘుపతిపేట, తోటపల్లి, ఊర్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేసే ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన కాన్పు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధ్యమన్నారు. గర్భిణులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భీమానాయక్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో రఘుపతి పేట ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రజిత, తోటపల్లి ఆస్పత్రి వైద్యుడు శరత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏపీఓ నిరంజన్, మంగమ్మ, పుష్ప, సూపర్‌వైజర్లు ప్రమోద్, శ్రీనివాసులు, బాలాజీ, వెంకటేష్, యశోద, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు

సాక్షి, నెట్‌వర్క్: ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రుణమాఫీ కాని రైతులతో కలిసి ప్రజాభవన్‌కు తరలివెళ్లకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. కొల్లాపూర్‌లో నరేందర్‌రెడ్డి, కట్టా శ్రీనివాసులు, కాటం జంబులయ్య, కలమూరి నిరంజన్, తిరుపతినాయక్, శేఖర్‌రెడ్డి, రాముడు, నర్సింహ, వెల్దండలో బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు యాదగిరి, శేఖర్, పెద్దకొత్తపల్లిలో బెట్టరి నాగరాజు, జక్కుల నర్సింహ, దండు మురళిలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

అక్రమ అరెస్ట్‌లు సరికాదు

అచ్చంపేట రూరల్: అధికార బలంతో కాంగ్రెస్ నాయకులు అక్రమ అరెస్టులు చేయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని బీజేపీ నాయకుడు శ్రీనునాయక్ ఆరోపించారు. గురువారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని అడ్డుకుంటామని పోలీసులు ముందస్తుగా బీజేపీ నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. నిజమైన, అర్హులైన ఎస్సీ మహిళకు చైర్‌పర్సన్ బాధ్యతలు అప్పగించాలన్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై వదిలారు.

బై బై గణేశా



తెలకపల్లి: మండల కేంద్రమైన తెలకపల్లితో పాటు ఆయా గ్రామాలలో కొలువుదీరిన గణనాథులకు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. తెలకపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, సిద్దార్థ మోడల్ స్కూల్ ఎదుట ఉట్లు కొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. అనంతరం గణనాథులను శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు.

పెద్దకొత్తపల్లి: గంగపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బెట్టరి నాగరాజు పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

స్థల పరిశీలన

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట కురువగుట్ట సమీపంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ అధికారులు గురువారం స్థలాన్ని పరిశీలించారు. సర్వే నంబర్ 346లో స్థలాన్ని పరిశీలించినట్లు ఆర్ఐ రాఘవేందర్, సర్వేయర్ శ్రీదేవి తెలిపారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, చిన్న బాలయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణంలో చోరీ

నాగర్‌కర్నూల్ క్రైం: వస్త్ర దుకాణంలో చోరీ అయిన ఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన డబ్బాలో వ్యాపారి గిరి దుస్తులను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే డబ్బాకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం డబ్బాను తెరిచేందుకు వెళ్లాడు. డబ్బా పైభాగాన్ని తొలగించడంతో చోరీ జరిగినట్లు గుర్తించాడు. రూ. 20 వేలు విలువ చేసే దుస్తులను చోరీకి గురైనట్లు బాధితుడు వాపోయాడు.

ఫొటోగ్రాఫర్ జలాల్ మృతి బాధాకరం

నాగర్‌కర్నూల్‌రూరల్: ఫొటోగ్రాఫర్ జలాల్ మృతి బాధాకరమని ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నేతాజీగౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడూరు మండలం సిర్సవాడలో ఆత్మహత్య చేసుకున్న జలాల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

జర్నలిస్టుకు ఆర్థికసాయం

అచ్చంపేట రూరల్: గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు చారగొండ వెంకటేష్‌కు గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బొజ్జ అమరేందర్‌రెడ్డి పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం చేశారు. ఆయన వెంట జర్నలిస్టులు ఉన్నారు.

కలప వాహనం పట్టివేత

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న కలప వాహనాన్ని ఫారెస్టు అధికారులు గురువారం పట్టుకున్నారు. పట్టణంలోని సమీపంలో ఉన్న టింబర్ డిపోకు తరలించారు. ఈ విషయమై అధికారులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

గుంతలు పూడ్చివేత

పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపురం, సింగవరం గ్రామాల్లో ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను గురువారం గోపులాపూర్ గ్రామ కార్యదర్శి స్వర్ణలత పూడ్చి వేయించారు. మేకల అంజి, రాముడు, ఆంజనేయులు, కృపాకర్ తదితరులు ఉన్నారు.

బీమా చెక్కు అందజేత

లింగాల: మండలంలోని వల్లభాపూర్ బ్రాంచి పోస్టాఫీసులో జీవితబీమా చేసిన మాకం సలేశ్వరం ఐదు నెలల కిందట ప్రమాదవశాత్తు మృతిచెందాడు. దీంతో జీవితబీమా నుంచి రూ.3,12,100లు మంజూరయ్యాయి. మృతుడి కుమారుడు ఉపేంద్రకు గురువారం చెక్కు అందజేశారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

కల్వకుర్తి: పట్టణంలోని అల్విజాన్ మసీదు వద్ద మిలాద్–ఉన్–నబీ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి సీఐ నాగార్జున ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని పురవీధులు, ప్రధాన కూడళ్ల గుండా నిర్వహించిన శాంతియాత్ర ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ పాల్గొన్నారు.

రికార్డులు పూర్తి చేయాలి

కోడేరు: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్లాంటేషన్ రికార్డులు పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఫీల్డు అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో మామిడి తోటల పెంపకం కోసం రైతులను గుర్తించాలని సూచించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

తెలకపల్లి: మహిళలు ఆర్థికంగా ఎదగాలని డీపీఎంఎస్ ఫైనాన్స్ వెంకటేష్, ఐబీ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో మహిళా సంఘాల సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఏపీఎం నిరంజన్, సీసీలు సుకునయ్య, సుజాత, నర్సింహ, పర్వత్‌బేగం పాల్గొన్నారు.

పైపులైన్‌ను పరిశీలించిన అధికారులు

తాడూరు: మండల కేంద్రంతోపాటు గుంతకోడూరు గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్ రైతుల పట్టాభూముల గుండా ఏర్పాటు చేయడంతో వ్యవసాయం కోసం రైతులు వేసుకున్న పైప్‌లైన్‌లు దెబ్బతిన్నాయి. దీంతో గురువారం ఏఈ శివశంకర్ మండల కేంద్రంలోని రైతు అర్జునయ్యకు చెందిన వ్యవసాయ పొలాన్ని సందర్శించారు. 45 మీటర్ల పైపులైన్, 300 ఫీట్లు కలిగిన బోరు నష్టానికి గురి అయినట్లు గుర్తించారు.